***RELEASED FROM***

***CPI(M) State Office***
H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
**తేది : 01 జూలై, 2022.**

## పెంచిన బస్ ఛార్జీలను వ్యతిరేకిస్తూ
## జూలై 2వ తేదీన బస్ స్టేషన్‌ల వద్ద ధర్నాలకు వామపక్ష పార్టీల పిలుపు

రాష్ట్ర ప్రభుత్వం మూడు నెలల కాల పరిమితిలోనే రెండోసారి డీజిల్ సెస్ పేరుతో రూ.500 కోట్లు భారం మోపుతూ ఆర్టీసి బస్ ఛార్జీలను పెంచడాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

ప్రజల నిరసనల ఫలితంగా డీజిల్ రేట్లు రూ.10లు తగ్గిన తరుణంలో డీజిల్ సెస్ పేరుతో భారం మోపడం శోచనీయం. 30 కిలోమీటర్ల పైన ప్రయాణించే ప్రయాణీకులందరిపైనా రూ. 10 నుండి రూ. 100ల వరకు టికెట్టుకు ధర పెంచడం గర్హనీయం. మరోవైపు విద్యార్థులు బస్ పాసుల రేట్లను ప్రభుత్వం పెంచడం అన్యాయం. ఇప్పటికే నిత్యావసర వస్తువులు, ఇతర ధరలు విపరీతంగా పెరిగి సామాన్య, మధ్యతరగతి ప్రజల జీవితాలు అతలాకుతలమవుతున్న ఈ సమయంలో ప్రజలకు ఉపశమనం కలిగించాల్సిందిపోయి బస్ ఛార్జీలు పెంచడం గోరుచుట్టుపై రోకటి పోటు అవుతుంది. పెంచిన బస్ ఛార్జీల నిర్ణయాన్ని తక్షణం ఉపసహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. బస్ ఛార్జీల పెంపుదలను నిరసిస్తూ జూలై 2వ తేదీన రాష్ట్ర వ్యాపితంగా అన్ని బస్‌స్టేషన్‌ల ముందు నిరసనలు, ధర్నాలు నిర్వహించాలని పిలుపునిస్తున్నాము.

(వి.శ్రీనివాసరావు)
సిపిఐ(యం)

(కె.రామకృష్ణ)
సిపిఐ

(వై.సాంబశివరావు)
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

(జాస్తి కిషోర్‌బాబు)
సిపిఐ(యంఎల్)

(కాటం నాగభూషణం)
యంసిపిఐ(యు)

(యన్.మూర్తి)
సిపిఐ(యంఎల్) లిబరేషన్

(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

(బి.ఎస్. అమర్‌నాథ్)
యస్‌యుసిఐ(సి)

(పి.వి.సుందరరామరాజు)
ఫార్వర్డ్‌బ్లాక్

(జానకి రాములు)
రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ